

## 14న ఛలో మంచిర్యాల విజయవంతం చేయండి

- పార్టీ శ్రేణులకు, అభిమానులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిలుపు

5వ పేజీలో..

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం 13, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## చీమలపాడు

# రక్తసిక్తం..

### బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అపశృతి



- నేతల రాకకోసం బాణసంచా కాలుస్తుండగా గుడిసెపై పడ్డ నిప్పురవ్వలు
- మంటల చెలరేగి గ్యాస్ సిలిండర్ భారీ విస్ఫోటనం..
- పేలుడు ధాటికి మంటలు ఆర్పేందుకు వచ్చిన వారి శరీర భాగాలు తెగిపడిన వైనం
- ఈ ఘటనలో నలుగురి మృత్యువాత, పలువురికి తీవ్ర గాయాలు..
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ..
- పార్టీ తరపున మృతులకు రూ.5లక్షలు, గాయపడిన వారికి రూ.2లక్షల చొప్పున ఆర్థిక సాయం
- నామ ముత్తయ్య ట్రస్ట్ తరపున రూ.2లక్షలు, రూ.50 వేల చొప్పన ఆర్థిక సాయం
- 3 రోజులు సంతాప దినాలు
- సీఎం కేసీఆర్ ఆదేశాలతో అప్రమత్తం, మెరుగైన చికిత్స
- పార్టీ కుటుంబ సభ్యులను పోగొట్టుకోవడం బాధించింది: బీఆర్ఎస్ నేతల దిగ్భ్రాంతి

2వ పేజీలో..

### ఐపీఎల్లోనే కాదు... ఖమ్మం రాజకీయాల్లోనూ

## సంచలనాలు నమోదవుతయ్!

- మా అజెండా బీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించడమే
- పదికి పది సీట్లు పొంగులేటి టీమే గెలుస్తుంది
- స్కూటర్ మీద తిరిగి ఈ స్థాయికి ఎదిగిన తీరును శీనన్నే వందసార్లు చెప్పారు
- జర్నలిస్టులకు సాయం చేయడానికి పొంగులేటి సిద్ధం..
- మీ వంతుగా ఎన్ని ఎకరాలు ఇస్తారు..?



- ఎంపీ నామాను ఇంటిపేరుతో దూషించి మళ్లీ మీ పార్టీలోకి చేర్చుకున్న విషయం మర్చిపోయారా?
- తమ్ముడ్ని సర్పంచ్‌గా గెలిపించుకోలేని లింగాల కమల్ రాజు నీకు మాట్లాడే అర్హత లేదు
- రాబోయే ఎన్నికల్లో తేల్చుకుందాం అప్పటి వరకు ఆగండి
- ఆగలేకపోతే ఏదైనా ఓ ఛానల్‌లో పోల్ పెట్టండి
- ఒక్క శాతం పోల్ శీనన్నకు తక్కువ వచ్చినా పోటీ నుంచి తప్పుకుంటాం..
- విలేకరుల సమావేశంలో పొంగులేటి వర్గీయులు మువ్వా, బేబీ స్వర్ణకుమారి, కోటా రాంబాబు, మలీదు జగన్

2వ పేజీలో..

### జిల్లాలో రెండో విడత

## గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు

(ఖమ్మం బ్యూరో, ఏప్రిల్12-కెరటం న్యూస్) :



జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకు విధి విధానాలపై అధికారులతో కలిసి గొర్రెల పెంపకందారుల సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్స్‌లకు కలెక్టర్ అవగాహనా మిగతా 2లో..



# చీమలపాడు
# రక్తసిక్తం..

**ఖమ్మం బ్యూరో, కారేపల్లి, కెరటం న్యూస్**

చీమలపాడు ఘటనలో మృతి చెందిన వారికి ప్రభుత్వం తరుపున ఎక్స్గ్రేషియ.. మంత్రి పువ్వాడ. మృతులకు రూ.10 లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షలు, పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం చీమలపాడు అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్గ్రేషియ ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రకటించారు. చీమలపాడు ఘటన పట్ల ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు. ఈ ఘటన తనను ఎంతో బాధించిందని విచారం వ్యక్తం చేశారు.ఇంతకాలం మాతో తిరిగిన పార్టీ కుటుంబ సభ్యులు మాకు ఆకస్మికంగా దూరం కావడం తీవ్రంగా బాధించిందన్నారు. పార్టీ కార్యకర్తలు మృతి చెందడం పట్ల తీవ్రంగా చింతిస్తున్నామని పేర్కొన్నారు.మా కళ్ళ ముందే ఈ ఘటన జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు కార్యకర్తలకు పార్టీ తరఫున రూ.5లక్షలు ,గాయపడిన వారికి రూ.2లక్షలు ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు.అలాగే నామ ముత్తయ్య ట్రస్ట్ నుంచి మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు నామ వెల్లడించారు .ఘటనలో ఇద్దరు చనిపోగా,నలుగురు గాయపడ్డారని ,మరొకరు పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలిపారు .ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి లోనూ,ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాటు చేశామన్నారు. అవసరమైతే అత్యవసరంగా హైదరాబాద్ తరలించేందుకు కూడా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ విషయమై డాక్టర్లతో నిత్యం సమాలోచనలు జరుపు తున్నట్లు తెలిపారు. ఘటన పట్ల చింతిస్తూ సంతాపసూచకంగా మూడు రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు నామ తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ సూచనల మేరకు కార్యకర్తలకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.మృతుల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉండడడం తోపాటు వారి కుటుంబాలను జాగ్రత్తగా చూసుకుంటుందని నామ నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఆత్మీయ సమ్మేళనాల్లో ఉత్సాహంగా, చురుగ్గా పాల్గొన్న కార్యకర్తలు కళ్ళముందు చనిపోవడం తమను ఎంతగానో బాధించిందన్నారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని ,వారికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ఈ సంఘటనను జీర్ణించుకోలేకపోతు న్నామని తెలిపారు .జిల్లాలో మూడు రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు వెల్లడించారు.

వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఈ ఘటన జరగడం చాలా బాధించిందన్నారు. ఇన్ని రోజులు కళ్ళ ముందు తిరిగిన కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకోవడం బాధించిందని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండదండగా ఉంటుందని తెలిపారు . క్షతగాత్రులకు మె రుగైన, నాణ్యమైన చికిత్స అందిస్తామన్నారు. విలేకరుల సమావేశంలో రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటే శ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కారేపల్లి మండల సీనియర్ నాయకులు ముత్యాల సత్య నారాయణ,కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కారేపల్లి దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు . ఈ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయి లో అన్ని విధాలుగా వైద్య చికిత్సలు అందిస్తామని ప్రకటించారు.

**చీమలపాడు ఘటనపై మాజీ ఎంపీ పొంగులేటి దిగ్భ్రాంతి**

కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన బాణాసంచా పేలుడు ఘటన పట్ల ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటన తనను కలిచివేసిందని పేర్కొన్నారు. ఈ సంఘటనలో అమాయకులైన ప్రజల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.50లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంఘటనకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. అన్ని రకాలుగా బాధిత కుటుంబాలను ఆదుకోవా లన్నారు. బాణాసంచా వల్లనే ఇది జరిగిందని అంటున్నారని ఇలాంటి సందర్భాల్లో పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటె బాగుండేదని అన్నారు. సిలిండర్ పేలడంతో జరిగిన సంఘటన కాళ్ళు,చేతులు పోగొట్టుకొన్న వారి ఆర్తనాదాలు చేస్తుంటే హృదవిదారకంగా ఉన్నాయని అంటూ, మృతులకు సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

**మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకోవాలి: సీపీఐ(ఎం)**

కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా పేలి గుడిసె దగ్ధమై గ్యాస్ సిలిండర్ పేరడంతో ఇద్దరు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే సిపిఐ (ఎం) నాయకులు ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించేందుకు బుధవారం హుటాహుటిన తరలివచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు క్షతగాత్రులను పరామర్శించారు. స్పృహలో ఉన్నవారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని అవసరమైతే హైదరాబాద్ తరలించాలని కోరారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఓదార్చారు.

**మృతుల కుటుంబాలను ప్రభుత్వమే అదుకోవాలి: నున్నా**

మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ లేదా ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కాళ్లు తెగిన వారికి రూ.50లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.20లక్షలు చొప్పున పరిహారం అందించాలని కోరారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా 'రెక్కాడితే కానీ డొక్కాడని' నిరుపేదలు అయినందున వారి కుటుంబాలకి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, వై.విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఐపీఎల్లోనే కాదు... ఖమ్మం రాజకీయాల్లోనూ
# సంచలనాలు నమోదవుతయ్!

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఐపీఎల్ మ్యాచ్లో రింకూ సింగ్ చివరి ఓవర్లో ఐదు బంతులకు వరుసగా ఐదు సిక్సను కొట్టి జట్టును గెలిపించడమే కాకుండా... రికార్డు సృష్టించాడు... అలాంటి రికార్డే ఖమ్మం రాజకీయాల్లోనూ రాబోవు ఎన్నికల్లో నమోదు కాబోతుంది.... పదికి పది సీట్లను పొంగులేటి టీమ్ గెలిచి ప్రభంజనం సృష్టించబోతుందని పొంగులేటి వర్గీయులు మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, డాక్టర్ కోటా రాంబాబు, మలీదు జగన్ పేర్కొన్నారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... మా జెండా అజెండా బీఆర్ఎస్ అభ్యర్థులని ఓడించి మా నాయకుడు అన్నట్లు ఒక్కరంటే ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటును తాకనివ్వకపోవడమేనన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు శీనన్న స్కూటర్ మీద తిరిగే వారని అంటున్నారని... ఆ విషయం శీనన్నే కొన్ని వందలసార్లు చెప్పారన్నారు. ఆయన స్కూటర్ మీద తిరిగే స్థాయి నుంచి ఈ స్థాయికి ఎలా ఎదిగారో ఉమ్మడి ప్రజలందరకీ తెలుసని అన్నారు. జర్నలిస్ట్ సోదరులకు సాయం చేయడానికి శీనన్న సిద్ధంగానే ఉన్నారని... మీ వంతుగా ఎన్ని ఎకరాలు ఇస్తారని ప్రశ్నించారు.... మీ వంతు సాయం ప్రకటించండి...తక్షణమే శీనన్న స్పందిస్తాడని తెలిపారు. నాడు సీఎం కేసీఆర్ని పొగిడి ఇప్పుడు తిడుతున్నారని పొంగులేటిని. విమర్శిస్తున్నారని 2018 లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలప్పుడు ఎంపీ నామాను సీఎం కేసీఆర్ ఇంటిపేరుతో దూషించి కొన్ని నెలలకే వచ్చిన ఎంపీ ఎన్నికల్లో పార్టీలో చేర్చుకుని సీటు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. రైతుల రుణమాఫీ ఊసేలేదని ఆరోపించారు. పేదల ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్ చేసే క్రమంలో ఎస్ఆర్ఎస్ పేరుతో దోపిడి చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే జీతాలు, లోన్ల విషయాల్లో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యూరిటీ ని శీనన్నకు తగ్గించారని, జరగరానిది ఏమైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే దానికి బాధ్యత వహించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే వెన్నుపోటు పొడిచే నాయకులు ఉన్నారని అది మీరే గ్రహించుకోవాలని సూచించారు. ఎంపీగా పొంగులేటి ఉన్నప్పుడు 100శాతం నిధులు ఖర్చు పెట్టి ప్రశంస పత్రం అందుకున్న మాట వాస్తవం కాదా అని గుర్తుచేశారు. జూపల్లి కృష్ణారావు ఆత్మీయ సమ్మేళనానికి రావడంతో పార్టీ వ్యతిరేకులు ఇంకెంతమందిని ఐక్యం చేస్తారో అనే భయంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారని విమర్శించారు. తమ్ముడ్ని సర్పంచ్ గెలిపించుకోలేని లింగాల కమల్ రాజు నీకు అస్సలు మాట్లాడే అర్హతే లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తేల్చుకుందాం అప్పటి వరకు ఆగండన్నారు. ఆగలేకపోతే ఏదైనా ఓ ఛానల్లో పోల్ పెట్టండి అని ఆ ఓటింగ్ లో ఒక్క శాతం పోల్ శీనన్నకు తక్కువ వచ్చినా రాబోయే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మందడపు తిరుమలరావు, దుంపల రవికుమార్, మియాభాయ్, కొప్పెర ఉపేందర్, ధరావత్ రామ్మూర్తి నాయక్ తదితరులు ఉన్నారు.

**బాధిత కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: పొంగులేటి (మాజీ ఎంపీ)**

**ఖమ్మం :** కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన బాణాసంచా పేలుడు ఘటన పట్ల ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.50లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంఘటనకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. అన్ని రకాలుగా బాధిత కుటుంబాలను ఆదుకోవా లన్నారు.

## జిల్లాలో రెండో విడత
# గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి..)

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని అధికారికంగా ప్రారంభిస్తుందని అన్నారు. జిల్లాలో మొదటి విడత క్రింద 15,660 మందికి గొర్రెల యూనిట్లు ఆందజేసినట్లు ఆయన తెలిపారు. 16,639 మంది లబ్ధిదారులకు రెండో విడత క్రింద పథకం అమలు చేయాల్సి ఉందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి ప్రభుత్వం ప్రారంభించిన వెంటనే జిల్లాలో గొర్రెల పంపిణీ అమలు జరిగేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ అన్నారు. గొర్రెల యూనిట్ పంపిణీ లబ్ధిదారులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ మొదలైన సర్టిఫికెట్స్ లను దరఖాస్తుతో పాటు సంబంధిత పశు సంవర్ధక అధికారికి సమర్పించాలన్నారు. లబ్ధిదారుని వాటా క్రింద 43 వేల 750 లను వాళ్ళ వర్చువల్ అక్కౌంట్‌లో జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 9,000 మంది లబ్ధిదారులు తమ వాటా ధనం జమ చేశారని, వారు డాక్యుమెంట్లను పశువైద్య అధికారికి సమర్పించాలని, లబ్ధిదారుని వాటా ధనం ఇంకా చెల్లించని వారు, వారి వాటా ధనం, పైన తెలిపిన ధృవ పత్రాలను సంబంధిత పశు వైద్యాధికారికి సమర్పించాలని కలెక్టర్ అన్నారు. గొర్రెల పంపిణీ యూనిట్ల లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. 2022 ఆగష్టు నెలలో గొర్రెల పంపిణీ పథకం అమలుకి సంబంధించి గ్రామాల ప్రాధాన్యతా క్రమం నిర్ణయించామని, దాని ప్రకారమే పథకం అమలు జరుగుతుందని, రాబోయే కొన్ని వారాలలోనే రెండవ విడత గొర్రెల పంపిణీ ప్రారంభం అవుతుందని, అందరూ ఈ విషయాన్ని పరిగణించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెండవవిడత గొర్రెల పంపిణీ కోసం ఎంపికైన లబ్దిదారులలో మరణించిన వారి స్థానంలో వారి నామినీలకు యూనిట్ అందించడం జరుగుతుందని, సదరు నామినీలు చనిపోయిన లబ్దిదారుల మరణ ధృవీకరణ పత్రం, నామినీ ధృవీకరణ పత్రం, నామినీ ఆధార్ కార్డ్, నామినీ కులధృవీ కరణ పత్రం లను, నామినీ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను వారి సంఘ అధ్యక్షుల ద్వారా, సంబంధిత పశు వైద్యాధికారికి సమర్పించాలన్నారు. ఈ అవగాహన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.వేణు మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్లు డా.భాను చౌదరి, డా.రమణి, గొర్రెల పెంపకందారుల సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కల సాకారం చేసిన మంత్రి పువ్వాడ

**ముఖ్యమంత్రి కేసీఆర్ కి అనేక సార్లు విజ్ఞప్తి చేసిన మంత్రి**

**పేదలకు వైద్య విద్యను మరింత చేరువ చేసిన మంత్రి పువ్వాడ కృషి**

**అభినందనీయమని కొనియాడిన వక్తలు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



వైద్య విద్యను అభ్యసించాలని, వైద్య వృత్తిని చేపట్టాలని ఆకాంక్షించిన పేద, సామాన్య విద్యార్థుల కలను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సాకారం చేసిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి యావత్ జిల్లా ప్రజల తరుపున మేయర్ పునుకొల్లు నీరజ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం వీడీఓస్ కాలని లోని మంత్రి పువ్వాడ గారి క్యాంపు కార్యాలయంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ శ్వేత, %దీ=బా% నగర అధ్యక్షుడు పగడాల నాగరాజ్, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణా, కమర్తపు మురళి, రాపర్తి శరత్, అశ్రీఫ్, కొల్లు పద్మ, షకీన, షంశుద్దిన్, తాజుద్దీన్, పరశురామ్ తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనాడు సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేసేందుకు విశేష కృషి చేసి ఈ విద్యా సంవత్సరం 2023-24 నుండి తరగతులు నిర్వహించేందుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ ను నేషనల్ మెడికల్ కమిషన్ జారీ చేయడం పట్ల వారి హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మెడికల్ కళాశాల కావాలి అని పలు మార్లు ప్రస్తావించిన సందర్భాల్లో ప్రతిపక్షాలు నవ్విన సందర్భాలు లేకపోలేదని, కానీ నేడు కళాశాల మంజూరై తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో నేడు వారికి ఇదే చెంప పెట్టు అన్నారు. వైద్య రంగంపై మంత్రి పువ్వాడకి అపరా అనుభవం ఉండటంతో వల్లనే కళాశాలను ఈ ఏడాదే కళాశాల తరగతులు ప్రారంభం అవుతున్నాయని పేర్కొన్నారు. పాత కలెక్టరేట్ భవనంలో ఇప్పటికే ఆయా తరగతుల నిర్వహణ కోసం రూ.166 కొట్లు మంజూరు చేయడం జరిగింది అని, ఈ విద్యా సంవత్సరం నుండే 100 సీట్లతో తరగతులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాల ఎర్పాటు ఖమ్మం జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఒక శిఖరం అని కొనియాడారు. అభివృద్ధి అంటే ప్రజలకు కావాల్సిన మాలిక సదుపాయాలు, వసతులతో పాటు భావి తరాలకు భవిష్యత్ ను అందించి ఉన్నత సమాజాన్ని నిర్మించడమే అని పేర్కొన్నారు. అనంతరం జై కేసీఆర్, జై పువ్వాడ అంటూ నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



## మండలం లో తమ్మినేని పర్యటన

**పలువురికి నివాళులర్పించిన తమ్మినేని**

రఘునాథ పాలెం, కెరటం న్యూస్

మండల పరిధిలోని కామంచికల్లు గ్రామంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పర్యటించారు. ఇటీవల మరణించిన కామంచికల్లు గ్రామ మాజీ సర్పంచ్ తొండల సత్యనారాయణ మాతృమూర్తి తోండల రాములమ్మ యొక్క దశదిన కార్యక్రమాలకు తమ్మినేని హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన వ్యాసాలకు సైదమ్మ కుటుంబాన్ని తమ్మినేని పరామర్శించి తన సానుభూతి తెలియజేశారు. తొమ్మిది గంట సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి, సిపిఎం నాయకులు అంబడిపూడి సుధాకర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గండు లక్ష్మీనారాయణ, అనంతనేనీ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన లను అష మాషిగా అనుమతులు ఇవ్వవద్దు

**మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి**

**కథకాటులకు మెరుగైన వైద్యం అందించాలి**

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్రు నాయక్**

ఖమ్మం ఏప్రిల్ 12. కెరటం న్యూస్

ఆత్మీయ సమ్మేళనం పేరుతో కారేపల్లి మండలం చీమలపాడు లో ఏర్పాటుచేసిన కార్యక్రమం అమాయక ప్రజలకు ముఖ్యంగా పేద గిరిజన లంబాడీల పాలిట మృత్యు పాషంగా మారిన ఉదంతను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ఆత్మీయ సమ్మేళనలను ఆశమాషి గా అనుమతులను ఇవ్వవద్దని లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోతు బద్రు నాయక్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆత్మీయ సమ్మేళన పేరుతో జరిగే సమావేశాల సందర్భంగా చలవిడిగా విచ్చలవిడిగా బాణాసంచా కాల్చడం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్యాస్ సిలిండర్ పేలటం, ఇరువురు చనిపోవడం మరికొందరు తీవ్రంగా గాయాలు కావడం క్షమించరాని తప్పిదమన్నారు. మృతి చెందిన కుటుంబాలకు తగిన న్యాయం చేయడమే కాకుండా క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఇలాంటివి సంఘటనలు మరోసారి పునరతావృతం కాకుండా అధికార పార్టీ నాయకులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పార్టీ తరపున ప్రభుత్వం తరపున ఎక్స్గ్రేషియే చెల్లించడమే కాకుండా వారి కుటుంబ సభ్యుల లో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



# కారేపల్లి మృతులను ఆదుకోవాలి

**బీజేపీ నేత కల్తి రాంప్రసాద్**

కారేపల్లి, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభ కార్యక్రమంలో బాణాసంచా సంచలన ప్రమాదం లో మృతి చెందిన వారికి 50 లక్షలు డిమాండ్ చేస్తూ కాళ్లు చేతులు బీజేపీ నేత కల్తి రాంప్రసాద్ కోరారు. గాయపడిన వారికి రూ. 25 లక్షలు డిమాండ్ చేస్తూ స్వల్ప గాయాలు అయినవారికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు నీ లేనిపోని మాటలు చెప్పి మీకు ఇల్లు వస్తున్నాయినీ పోడు భూములు పట్టాలు వస్తున్నాయి ప్రజలను నమ్మించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువెళ్తుంది బాధ్యత వహించాల్సిందే డిమాండ్ చేస్తున్నాం.

# ప్రచార ఆర్బాటం కోసం ప్రజల ప్రాణాలు తీస్తారా?



**బుర్ర ఉపేంద్ర సాహు**

**బి.ఎస్.పి. ఖమ్మం జిల్లా అధ్యక్షులు**

కారేపల్లి, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం, చీమలపాడు లో బి.ఆర్.ఎస్. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన లో మృతులు, క్షత గాత్రులకు న్యాయం చేయాలని బి. ఎస్. పి. ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. నాయకుల అత్యుత్సాహం, ప్రచార ఆర్బాటంతో బాణాసంచా కాలుస్తున్న సందర్భంగా నిప్పురవ్వలు పక్కనున్న గుడిసెల మీద పడి గుడిసెలో ఉన్నటువంటి గ్యాస్ సిలిండర్ పేలిపోయి 3 (ముగ్గురు) వ్యక్తులు మరణించడం, 15 మంది తీవ్ర గాయాల పాలవడం జరిగిందని, ఆత్మీయ సమ్మేళనాల పేరుతో బి.ఆర్.ఎస్ పార్టీ మారణ హెూమానికి పాల్పడుతోందని ప్రచార ఆర్భాటంతో ప్రజల ప్రజల ప్రాణాలు తీస్తోందని, ఈ ఘటన కేవలం బి.ఆర్.ఎస్. నాయకుల తప్పిదమేనని, మృతులకు బి.ఆర్.ఎస్. నాయకులు బాధ్యత వహించాలని, పార్టీ కార్యక్రమం లో జరిగిన ఘటన కాబట్టి మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, క్షతగాత్రులకు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను బి. ఆర్. ఎస్. పార్టీయే చెల్లించాలని, మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. శాంతిపూర్వక నిరసన తెలియజేస్తూ ఉంటే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించారని, మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న బీఎస్పీ నాయకులను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. దమృతులు కుటుంబాలకు మరియు క్షతగాత్రులకు న్యాయం జరిగేవరకు వారి పక్షాన బి. ఎస్. పి. పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి. జిల్లా కార్యదర్శులు బానోత్ రాంబాబు, బి. ఉపేందర్, అయితగాని శ్రీనివాస్ గౌడ్, ఎం. సుభాష్ చంద్రబోస్, మహిళా కన్వీనర్లు బానోత్ రజిని, ఉప్పల మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు ఘటన బాదాకరం

**మృతుల కుటుంబాలకు,గాయపడిన వారికి బీఆర్ యస్ పార్టీ అండగ ఉంటుంది:బాణోత్ మదన్ లాల్**

కారేపల్లి, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమలపాడు గ్రామంలో జరిగిన సంఘటన బాధాకరం అని మరణించిన వారికి గాయపడ్డ వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది ఆదుకుంటుందని వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ అన్నారు, కారేపల్లి మండలం చీమలపాడు లో జరిగిన సంఘటనను హైదరాబాదులో ఉన్న బానోత్ మదన్ లాల్ తెలుసుకుని వెంటనే హైదరాబాద్ నుండి ఖమ్మం కు బయలుదేరారు ,ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గాయపడిన ప్రతి కుటుంబాన్ని మరణించిన వారి కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటుందన అన్నారు.

# జై భారత్ మంచిర్యాల బహిరంగ సభకు భారీగా ప్రజలు తరలిరండి

## పువాళ్ళ దుర్గా ప్రసాద్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర నియోజకవర్గ స్థాయి మండల అధ్యక్షులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ రాపోల్ జయప్రకాష్ విచ్చేశారు. మధిర నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవ్వళ దుర్గా ప్రసాద్ వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని 20 రోజు క్రితం వచ్చిన అకాల వర్షంతో ఎంతో మొక్కజొన్న రైతులు నష్టపోయారు, నష్టపోయిన వారు నేడు మొక్కజొన్నలు చేతికి వచ్చిన గాని తక్కువ ధరతో వాటిని కొనడం జరుగుతుంది. తీవ్ర నష్టం జరిగినా రైతులను మార్కెట్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలను 2500 రూపాయలకు ఎక్కువగా పడేటట్లు అధిక ధరలతో విక్రయించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అన్నారు. అనంతరం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర మంచిర్యాల చేరుకున్న సందర్భంగా ఈనెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు మధిర నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతున్న ప్రధాని మోడీని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ పట్ల బిజెపి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఆదాని ఆస్తులపై జేపీసీ వేయాలని కోరిన రాహుల్ గాంధీని సభలో లేకుండా చేసే కుట్రలో భాగమే ఈ అనర్హత వేటు అని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీకి మద్దతుగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు యనమల రేవంత్ రెడ్డి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ మరియు ఏఐసీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు చాటి చెప్పడానికి నిర్వహించే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ సమావేశంలో మధిర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిగాలి దుర్గారావు జిల్లా నాయకులు కన్నెబోయిన గోపి, పేంద్రా అంజయ్య , బండారు నరసింహారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, బిట్రా ఉద్దండయ్య, షేక్ జహంగీర్, పగిడిపల్లి డేవిడ్, రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, బాజీ మొదలగు వారు పాల్గొన్నారు.



# మచ్చలేని మహానాయకుడు అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి

## కుంజా బొజ్జి రెండో వర్ధంతి సభలో కొనియాడిన పలువురు నాయకులు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 12 దుమ్ముగూడెం :**

భద్రాచలం నియోజకవర్గం లో మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా పనిచేసి మచ్చలేని మహా నాయకుడుగా నిలిచిన వ్యక్తి కామ్రేడ్ కుంజ బొజ్జి అని పలువురు నాయకులు కొనియాడారు కుంజ బొజ్జి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం ములకపాడు యలమంచి సీతారామయ్య భవన్లో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రెండవ వర్ధంతి సభ నిర్వహించారు ఈ వర్ధంతి సభలో ముందుగా అమరజీవి కుంజా బొజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సిఐటియు మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య రైతు సంఘం మండల కార్యదర్శి కొడాలి లోకేష్ మాట్లాడుతూ కుంజా బొజ్జి అందరివాడు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మచ్చలేని మహా నాయకుడు గా పేరు తెచ్చుకున్న బొజ్జి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిలో ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించడంలో ఎనలేని కృషి చేశాడని కొనియాడారు ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తే చాలు విలాసవంతమైన భవంతులు కోట్ల రూపాయలు నగదు ఆస్తులు సంపాదించుకునే ప్రస్తుత పరిస్థితులలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా తాను నమ్మిన మార్క్సిస్టు సిద్ధాంతానికి కట్టుబడి సాధారణ జీవితాన్ని గడిపేడని తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండాని విడువలేదని అన్నారు అమరజీవి మాజీ శాసనసభ్యులు కుంజా బొజ్జి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మారాయి గూడెంలో వర్ధంతి సభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి టి ఏ జి ఎస్ మండల కార్యదర్శి మారాయి గూడెం సర్పంచ్ తోడం తిరుపతిరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విద్యా వైద్యం విద్యుత్ రహదారులు సాగునీరు త్రాగునీరు వంటి మౌలిక వసతులు ఆయన కృషితోనే కల్పించబడ్డాయని అన్నారు ఈ కార్యక్రమంలో కారం రాంబాబు దల్లి కోటి స్వయం జంపన్న సోంది వీరాస్వామి రమేష్ జోగయ్య సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# 5 వ షెడ్యూలు హక్కుల కోసం ఏజెన్సీ చట్టాల అమలు కోసం ఆదివాసీలు సమిష్టిగా ఉద్యమించాలి

## జాతీయ సలహాదారు కోర్స వెంకటేశ్వరరావు పిలుపు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 12 దుమ్ముగూడెం :**

ఐదవ షెడ్యూలు హక్కుల కోసం ఏజెన్సీ చట్టాల అమలు కోసం ఆదివాసీలు వివిధ సంఘాలతో విడివిడిగా కాకుండా ఒకే ఎజెండాతో ఐక్యంగా కలిసి పోరాడాలని జాతీయ సలహాదారు కోర్స వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు బుధవారం గంగోలు గ్రామ పంచాయతీ రైతు వేదిక భవన్లో ఏ ఎస్ పి , ఏవీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోర్స వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గౌరవ జాతీయ సలహాదారులు కొనసా వెంకటేశ్వ రావు గారు మాట్లాడుతూ ఏజెన్సీ లో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకునే విధానంలో విఫలమవుతున్నారని ఆయన అన్నారు మన వనరులను మనం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆదివాసి గ్రామాలు గ్రామ కమిటీల బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఏవీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరావు ఎస్పీ జిల్లా అధ్యక్షులు తెల్లం నరసింహారావు దొర ప్రధాన కార్యదర్శి నూప సీతయ్య డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర కొత్తపల్లి మాజీ సర్పంచ్ రేసు వీరస్వామి విశ్రాంత విఆర్ఓ రేసు ఆది నారాయణ ఎర్రబోరు సర్పంచ్ కొమరం బాలకృష్ణ మండల పరిధిలో వివిధ గ్రామాల పెద్దలు ఆదివాసి గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

# డోర్నకల్-మిర్యాలగూడెం రైల్వే లైన్ ఎల్కైన్‌మెంట్ మార్చుచేయాలి

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**



కొత్తగా చేపట్టబోయే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుండి నల్గొండ జిల్లా మిర్యాలగూడెం రైల్వే ల్కైను ఎల్కైన్‌మెంట్ మార్పు చేయించాలని సిపిఎం పార్టీ ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావును కోరింది. బుధవారం నాడు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 గ్రామాల రైతులు, సిపిఎం నాయకులు 100 మందితో నామాను కలిసి కొత్త రైల్వే ల్కైను వలన వచ్చే నష్టాలు, సమస్యల గురించి చర్చించారు. కొత్త రైల్వే ల్కైనును ఖమ్మం జిల్లాలో మల్లెమడుగు స్టేషన్ నుండి ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు, రామన్నపేట, పల్లెగూడెం, రెడ్డిపల్లి, ముత్తగూడెం, ఏదులాపురం, గుర్రాలపాడు, తెల్దారుపల్లితో పాటు ముదిగొండ, నేలకొండపల్లి మండలాల నుండి కోదాడ నుండి వెళ్తుంది. ఈ ప్రాంతంలో ఎకరా భూమి 3 నుండి 4 కోట్ల రూపాయల ధర పలుకుతుంది. ముఖ్యంగా ఖమ్మం రూరల్‌లో పెద్ద సంఖ్యలో వెలిసిన రియల్ ఎస్టేట్ వెంచర్స్‌లో పేద, మధ్య తరగతి ప్రజలు స్థలాలు కొని ఇళ్ళ నిర్మాణం చేశారు. భూములు కోల్పోయే రైతులంతా ఎకరం, రెండు ఎకరాల రైతులే అధికం. పైగా ఈ ప్రాంతంలో చాలా గ్రామాలు గతంలో మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపారు. రాజకీయ కారణాలతో మళ్ళీ విడగొట్టినప్పటికీ, తిరిగి కార్పొరేషన్‌లో కలిపే అవకాశం ఉంది. కనుక నగరంలో నుండి కొత్త ల్కైను వేయటం కూడ సరైంది కాదని ఎం.పి.కి వివరించారు. సావధానంగా విన్న నామానాగేశ్వరరావు మీ సమస్య పరిష్కారం కొరకు కేంద్ర రైల్వే మంత్రికి లేఖ రాస్తానని, మార్చేందుకు కృషి చేస్తానని హామీ యిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, ఊరడి సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, మాజీ జడ్.పి.వైస్ చైర్మన్ సిద్దినేని కోటయ్య, సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావ్, జాలారు సంగయ్య, పి. సంగయ్య, నందిగామ కృష్ణ, పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు, రైతు సంఘం నాయకులు, 10 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# 14 న దేగల సైదయ్య 27 వర్ధంతి సభను జయప్రదం చేయండి

## పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

ఈనెల 14 న మండలంలోని కోరట్లగూడెం గ్రామంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ అమరజీవి దేగల సైదయ్య 27వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోరట్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి కోరట్లగూడెం గ్రామంలో జోనల్ కమిటీ సమావేశం బండి రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన కోరట్లగూడెం గ్రామంలో దేగల సైదయ్య వర్ధంతి సభను సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

**కెరటం న్యూస్ ఏప్రిల్ 12 దుమ్ముగూడెం:**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల పరిధి మంగవాయి బాడవ గ్రామానికి చెందిన పర్శిక జపన్న( 20 ) బుధవారం మృతి చెందాడు ఈనెల 7వ తేదీన ద్విచక్ర వాహనంపై రాత్రి 7 గంటల సమయంలో భద్రాచలం వెళుతుండగా మండల పరిధి సీతారాంపురం నరసాపురం గ్రామాల మధ్య ట్రాక్టర్ ఢీకొట్టడంతో కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు కాగా కుటుంబీకులు భద్రాచలంలో ఓ ప్రైవేటు హాస్పటల్లో చేర్పించి చికిత్స ఇప్పిస్తున్నారు ఈ క్రమంలో మంగళవారం విరిగిన కాలికి ఆపరేషన్ నిర్వహించారు ఆపరేషన్ ముందు వరకు స్పృహలో ఉండి అందరితో చలాకిగా మాట్లాడిన జంపన్న బుధవారం ఉదయం మరణించాడు దీంతో కుటుంబీకులు హాస్పిటల్లో అందించిన వైద్యంపై పలు అనుమానాలతో బుధవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేయించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు ఇదిలా ఉండగా జంపన్న మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జంపన్న ను భద్రాచలంలో ఓ ప్రైవేటు హాస్పిటల్ (ఎముకలకు సంబంధించిన వైద్యం అందించే) లో చేర్పించక పరీక్ష చేసిన హాస్పిటల్ సిబ్బంది వైద్యులు కాలు విరిగినట్లు ఆపరేషన్ చేసి కట్టు వేస్తే నయమవుతుందని తెలిపినట్లు తెలిసింది కాగా ప్రమాదం జరిగిన నాలుగో రోజు జంపన్నకు కాలికి ఆపరేషన్ నిర్వహించగా మరుసటి రోజే మరణించడంతో కిడ్నీలపై ప్రభావం పడి మరణించాడని వైద్యులు హాస్పటల్ సిబ్బంది తెలిపినట్లు తెలిసింది దీంతో కుటుంబీకులు కాలికి ఆపరేషన్ చేస్తే కిడ్నీలు పాడవడం ఏంటని హాస్పిటల్ లో జాయిన్ చేసిన రోజు ఈ కిడ్నీలు సమస్య ఉందని తెలపని హాస్పటల్ సిబ్బంది జంపన్న చనిపోయిన తర్వాత ఈ విషయాన్ని చెప్పడంపై సందేహపడ్డారు కాగా జంపన్న మృతిపై రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనపై మాత్రమే కేసు నమోదు చేసి దుమ్ముగూడెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# ప్రజా చైతన్యమే లక్ష్యంగా ప్రజాపోరు యాత్ర

### మీడియా సమావేశంలో సిపిఐ నేతలు భాగం, పోటు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అనేక దశాబ్దాల పాటు ప్రజా స్వామ్య భారతదేశంలో కొనసాగిన రాజ్యాంగ విలువలకు బిజెపి తిలోదకాలు ఇచ్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం పునాదులుగా రూపుదిద్దుకున్న వ్యవస్థ ఇప్పుడు బిజెపి కారణంగా ప్రమాదంలో పడిందన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ మోడీ విధానాలతో కుదేలైందన్నారు. సంపన్నుల కోసం మాత్రమే బిజెపి పాలన కొనసాగుతుందని సామాన్యులు సమిధలు అవుతున్నారన్నారు. కార్పొరేట్ శక్తులకు అన్ని వనరులు కల్పిస్తున్నా బిజెపి అంబానీ, అదానీలను పెంచి పోషిస్తుందని ఆయన ఆరోపించారు. మతం పేరున విభజన తీసుకు వచ్చి రాజకీయ లబ్ధి పొందెందుకు ప్రయత్నిస్తుందని ఈ క్రమంలో బిజెపి విధానాలను ప్రశ్నించిన వారిపై నిర్బంధాలు పెరుగుతున్నాయని ప్రశ్నించే వారిని జైళ్లలో పెడుతున్నారని హేమంతరావు తెలిపారు. దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఆర్థిక కుంభకోణాలకు సంబంధించి విపక్షాలు అనేక ఆరోపణలు చేసినా మోడీ సర్కార్ స్పందించక పోవడం శోచనీయమన్నారు. ప్రైవేటీకరణ ఫలితంగా రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ఆయా



వర్గాలకు దక్కడం లేదని బిజెపి, ఆర్ఎస్ఎస్లు రిజర్వేషన్ వ్యతిరేకులని ఆయన విమర్శించారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపిని ఇంటికి పంపడం ఎజెండాగా వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు సిపిఐ కృషి చేస్తుందన్నారు.

**14 నుంచి ప్రజాపోరు యాత్ర :**

ఈనెల 14 నుంచి 21 వరకు ఖమ్మంజిల్లాలో సిపిఐ ప్రజా పోరు యాత్రను నిర్వహించనున్నట్లు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. పెండింగ్ సమస్యల పరిష్కారం, జనచైతన్యం లక్ష్యంగా జరగనున్న ప్రజాపోరు యాత్రలో పోడు భూమికి పట్టాలు, సీతారామ మొదలైన ప్రాజెక్టుల సత్వర నిర్మాణం, రేషన్ కార్డులు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాలు సిపిఐ గ్రామాల్లో యాత్ర నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. 19న ఏన్కూరు, కాచేపల్లి, కామేపల్లి మండలాల్లోనూ, 16న రఘునాథపాలెం, కొణిజర్ల మండలాల్లోనూ, 17న మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లోనూ, 18న చింతకాని, ఖమ్మం కార్పోరేషన్ ప్రాంతాల్లోనూ, 19న ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో సాగుతుందని తెలిపారు. ప్రతి మండలంలోనూ, బలమైన గ్రామాల్లో బహిరంగ సభలు జరుగుతాయన్నారు. 20న ముస్తఫానగర్, 21న రూరల్ మండలం ఎదులాపురం గ్రామంలో భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు ప్రసాద్ తెలిపారు. ఈ బహిరంగ సభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చీమలపాడు ఘటనలో మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఆదుకోవాలి: సీపీఐ(ఎం)

### క్షతగాత్రులను పరామర్శించిన పార్టీ ప్రతినిధులు

**మృతుల కుటుంబాలకు రూ. కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**

**తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇవ్వాలి..**

**అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలి: జిల్లా కార్యదర్శి నున్నా**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





కారేపల్లి మండలం చీమలపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో బాణాసంచా పేలి గుడిసె దగ్ధమై గ్యాస్ సిలిండర్ పేరడంతో ఇద్దరు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే సిపిఐ (ఎం) నాయకులు ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న క్షతగాత్రులను పరామర్శించేందుకు బుధవారం హుటాహుటిన తరలివచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు క్షతగాత్రులను పరామర్శించారు. స్పృహలో ఉన్నవారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని అవసరమైతే హైదరాబాద్ తరలించాలని కోరారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను ఓదార్చారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వమే అదుకోవాలి: నున్నా మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ లేదా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కాళ్లు తెగిన వారికి రూ.50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 20 లక్షలు చొప్పున పరిహారం అందించాలని కోరారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన వారంతా 'రెక్కాడితే కానీ డొక్కాడని' నిరుపేదలు అయినందున వారి కుటుంబాలకి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### సిపిఐ ప్రజా చైతన్య యాత్ర గోడ పత్రికలు ఆవిష్కరణ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 12 దుమ్ముగూడెం**



ఈనెల.14.వ తారీకు నుండి నెలరోజుల పాటు జరిగే సి.పి.ఐ.ప్రజా చైతన్య యాత్రను. జయప్రదం చేయాలని స్థానిక లక్ష్మీనగరం సెంటర్ లో బుధవారం సి.పి.ఐ.నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రావులపల్లి రవికుమార్ గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 14.వ తారీఖున చర్ల మండలం నుండి జన చైతన్య యాత్ర ప్రారంభం అవుతుందని అదేరోజు మధ్యాహ్నం దుమ్ముగూడెం మండలం నుండి భద్రాచలం వైపుగా యాత్ర సాగుతుందని ఈ యాత్రలో. సి.పి.ఐ. నాయకులు. పార్టీ కార్యకర్తలు కార్మికులు.కర్షకులు.అందరూ అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. జిల్లా సమితి సభ్యులు. కుంజ.శ్రీనివాస్ జిల్లా సమితి సభ్యులు నోముల రామి రెడ్డి . మండల సహాయ కార్యదర్శి. తాటిపూడి రమేష్. రైతు సంఘం నాయకులు. బొల్లోజు వేణు.సొసైటీ డైరెక్టర్. పాయిం చలపతి. తామ చిన్న ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## 14న ఛలో మంచిర్యాలను విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులకు, అభిమానులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిలుపు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాహుల్ గాంధీ పై మోపిన పార్లమెంట్ అనర్హత వేటును వ్యతిరేకిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఈ నెల 14 న నిర్వహించ తలపెట్టిన ఛలో మంచిర్యాల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, అభిమానులకు, కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పిలుపు నిచ్చారు. టీపీసీసీ, సీఎల్పీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాహుల్ గాంధీకి మద్దతుగా ఈ నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి రోజున మంచిర్యాల డిసీసీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఏఐసీసీ అగ్రనేత మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా అక్రమ కేసులు నమోదు చేసి ఆ కేసులపై రెండేళ్ల జైలు శిక్ష పడేలా చేసి ఆయనపై ఎంపీగా అనర్హత వేటు వేసి ఒక్కరోజు లోనే ఇంటిని సైతం ఖాళీ చేయించి ఒక భారీ కుట్రకు తెరలేపారని అన్నారు.దేశంలోని జాతీయ సంపదను ప్రజా ఆస్తులను ఆధానికు ధారాదత్తం చేసి అవినీతికి పాల్పడుతున్న అంశాలపై రాహుల్ గాంధీ నిలదీయడం, ఆధాని అక్రమ సంపాదనలపై, హిండెన్ బర్గ్ నివేదికల ఆధారంగా జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలన్న డిమాండ్ చేస్తున్న తరుణంలో రాహుల్ గాంధీ పై ఇలాంటి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, రాహుల్ గాంధీకి మద్దతుగా ఉండాలన్న లక్ష్యంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా మంచిర్యాలలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ సభకు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ సెక్రెటరీ ఇన్చార్జి తెలంగాణ శ్రీ మాణిక్ రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శులు శ్రీ రోహిత్ చౌదరి, శ్రీ నదీమ్ జావీద్, శ్రీ బోసురాజు, టీపిసిసి అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, శాసనసభ్యులు శ్రీ దుదిల్ల శ్రీధర్ బాబు, శ్రీమతి దానసరి అనసూయ (సీతక్క), శ్రీ పొదెం వీరయ్య, శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి), శాసనమండలి నేత శ్రీ టీ జీవన్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు అందరూ హాజరవుతారని తెలిపారు. అనంతరం పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. పేపర్ లికులతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమ్మే ప్రయత్నంలో కేంద్రం బిజీ గా ఉన్నాయని ఏద్దేవ చేశారు. దేశ ఐక్యతకు కాంగ్రెస్ అధినాయకత్వం పరితపిస్తుంటే రెండు ప్రభుత్వాలు ప్రతి పక్షాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. రాహుల్ గాంధీ కి మద్దతుగా 14న మంచిర్యాల సభకు భారీ గా కదిలి రావాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పాలేరు పీ సీ సీ సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోసుకో దాసుకో అన్నా రీథిలో పని చేస్తున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ కి మద్దతుగా 14న భారీ గా కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి రాపో లు జయప్రకాష్,పి సి సి సభ్యులు రాయల నాగేశ్వ రావు,పుచ్చకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం,లకావత్ సైదులు నాయక్,దుద్దుకూరి వెంకటేశ్వర్లు,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్, కొట్టెముక్కల నాగేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.